సాక్షి 24/7 తూర్పుగోదావరి
గురువారం 5-7-2018
EAST GODAVARI
గరిష్ఠం 34.0° / కనిష్ఠం 27.0°

## జేఎన్‌టీయూకేలో పీఈపీసీఈ వ్యవస్థాపక దినోత్సవం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూకేలో పెట్రోకెమికల్ ఇంజినీరింగ్, పెట్రోలియం ఇంజినీరింగ్ 6వ వ్యవస్థాపక దినోత్సవం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఓఎన్‌జీసీ కాకినాడ అసెట్ మేనేజర్ అలోక్‌నందన్ మాట్లాడుతూ స్టూడెంట్ చాప్టర్ ద్వారా ప్రముఖులతో కలిసి వారి అనుభవాలను తెలుసుకుని, తద్వారా జీవిత పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. సవాళ్లను దీటుగా ఎదుర్కోవాలన్నారు. పరిస్థితులకు అనుగుణంగా త్వరితగతిన తగిన నిర్ణయాలు తీసుకుని, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం సాధించాలన్నారు. నూతన ఆవిష్కరణలపై విద్యార్థుల దృష్టి సారించాలని, వాటి ద్వారానే పలు సమస్యలకు జవాబు దొరుకుతుందని చెప్పారు. ఎస్‌పీఈ చార్టర్ ద్వారా ప్రపంచీకరణ సవాళ్లను గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెట్రోలియం కోర్సు డైరెక్టర్ కె.వి.రావు, అధ్యాపకులు సి.వి.జి.కృష్ణ, ఎస్.కె.ఎస్.చార్యులు, డాక్టర్ మీరాసాహెబ్, పెట్రోకెమికల్ ఇంజినీరింగ్, పెట్రోలియం ఇంజినీరింగ్ విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
తూర్పు గోదావరి
గురువారం,5 జులై 2018
8పేజీలు

## జెఎన్‌టియుకెలో
## పిఇ అండ్ పిసిఇ విభాగం 6వ వ్యవస్థాపక దినోత్సవం

కాకినాడ, మేజర్‌న్యూస్ : స్థానిక జెఎన్‌టియుకె ప్రాంగణంలో బుధవారం సాయంత్రం 5.30 గంటలకు అలూమ్ని ఆడిటోరియంలో పెట్రోలియం ఇంజనీరింగ్ అండ్ పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ (పిఇ అండ్ పిసిఇ)విభాగం ఆరవ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సొసైటీ ఆఫ్ పెట్రోలియం ఇంజనీర్స్ కాకినాడ సెక్షన్ చైర్‌పర్సన్, ఓఎన్‌జిసి కాకినాడ ఈస్ట్రన్ ఆఫ్ షోర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ అసెట్ మేనేజర్ అలోక్‌నందన్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముఖ్య అతిథులుగా పిఇ అండ్ పిసిఇ విభాగాధిపతి డా.కె.మీరాసాహెబ్, పెట్రోలియం విభాగం నుండి సివిజి కృష్ణ, ఎస్‌కెఎస్ చార్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పెట్రోలియం కోర్సుల ఫ్యాకల్టీ అడ్వైజర్, జెఎన్‌టియుకె ఎస్‌పిఇ స్టూడెంట్ చాప్టర్ ప్రొ.కెవి రావు పెట్రోలియం విభాగం సాధించిన విజయాలుపై విశదీకరించారు. ఈ సందర్భంగా అలోక్‌నందన్ మాట్లాడుతూ ఎస్‌పిఇ స్టూడెంట్ చాప్టర్ ద్వారా ప్రముఖులతో కలసి వారి అనుభవాల ద్వారా జీవిత పాఠాలు నేర్చుకోవాలి, సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. పరిస్థితులకు తగిన విధంగా త్వరితగతిన తగిన నిర్ణయాలు తీసుకుని సమస్యల పరిష్కారించేలా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. నూతన ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారించాలని, ఆవిష్కరణలతో పలు సమస్యలకు జవాబుదొరుకుతుందన్నారు. విద్యార్థులు ఎస్‌పిఇ చాప్టర్ ద్వారా ప్రపంచీకరణ సవాళ్ళ గురించి తెలుసుకుని పరిష్కరించేందుకు మార్గాలను అన్వేషించాలన్నారు. పరిశ్రమలతో అనుసంధానమైన అక్కడ నెలకొన్న సమస్యలను అధ్యయనం చేయడం వలన అనుభవం సంపాదించవచ్చన్నారు. ప్రతిరోజు ఒక కొత్త పాఠం అనుభవం ద్వారా నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా 2018-19 ఎస్‌పిఇ కాకినాడ చాప్టర్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం అతిథులకు మెమెంటోలను అందచేసారు. ఈ కార్యక్రమంలో పిఇ అండ్ పిసిఇ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

5137